క్లుప్తంగా

నేటి 'జగనన్న ఆరోగ్య సురక్ష' వివరాలు

నందలూరు (రాజంపేట) : నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ మేడా విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పుల్లంపేట : నేడు గురువారం అనంతయ్యగారిపల్లిలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రఘురాం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని పేర్కొన్నారు. గ్రామస్తులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వన్య ప్రాణులను సంరక్షించాలి



పొన్నవోలులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సిద్దవటం : వన్య ప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిద్దవటం డిప్యూటీ రేంజర్ కె. ఓబులేస్ తెలిపారు. బుధవారం అంతర్జాతీయ జంతు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన పలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మాట్లాడారు. వన్య ప్రాణుల వారోత్సవం సందర్భంగా సిద్దవటం మండలంలోని వంతాటిపల్లె ఎస్సీకాలనీలో, పొన్నవోలు, కొత్తపల్లి, వెంకటాయపల్లి గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించామన్నారు. అడవుల అభివృద్ధికి వన్యప్రాణులు కీలకమన్నారు. వన్యప్రాణులు అంతరించడం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందన్నారు. కార్యక్రమంలో అటవీ శాఖ ఎఫ్‌బీఓలు రాజశేఖర్‌రెడ్డి, పెంచల్‌రెడ్డి, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఏపీఎండీసీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి మురళి

ఓబులవారిపల్లె : మంగంపేట ఏపీఎండీసీలో పనిచేసే అవుట్ సోర్సింగ్, ట్రైనీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోకూరి మురళి పేర్కొన్నారు. బుధవారం మంగంపేట ఏపీఎండీసీ కార్యాలయ ప్రాంగణంలో ఏపీఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోకూరి మురళి మాట్లాడుతూ కార్పొరేషన్‌లో సంవత్సరాలుగా అవుట్‌సోర్సింగ్, ట్రైనీలుగా పనిచేస్తున్నారని వారు రిటైర్‌మెంటుకు దగ్గర పడుతున్నారని వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. అంతేకాకుండా సమాన పనికి సమాన వేతనంలో లోటుపాట్లను వెంటనే పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు చెల్లించాలని, చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో వడ్డి లక్ష్మీనారాయణ, బత్తల హరి, తుమ్మల వినోద్, లవులూరు వాసు, తుమ్మల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపులే అవార్డులు



ఉపాధ్యాయుడు మున్వర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రాయచోటి అర్బన్ : సేవలకు తగిన గుర్తింపులే అవార్డులని పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం షామీర్‌బాషా అన్నారు. బుధవారం పాఠశాలలో రాయచోటి ప్రాంతాం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మున్వర్‌బాషా, మహమ్మద్ హాషిం, సయ్యద్‌నసీర్, సికిందర్‌బాషా, నజీద్ తర్బేజ్, మొగల్ ఆయిషాలను శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, సిబ్బందిలు పాల్గొన్నారు.

యార్డులో చెత్తను క్రమపద్ధతిలో వేయండి



కంపోస్టు యార్డును పరిశీలిస్తున్న పోలా

రాజంపేట రూరల్ : కంపోస్టు యార్డులో చెత్తను ఒక క్రమ పద్ధతిలో వేయాలని మున్సిపల్ సిబ్బందిని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి ఆదేశించారు. రాయచోటి రహదారి ఎస్‌ఆర్ పాళెం సమీపంలో ఉన్న కంపోస్టు యార్డును కమిషనర్ ఎం.జనార్దనరెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రవికుమార్‌లతో కలిసి బుధవారం చైర్మన్ పోలా పరిశీలించారు. యార్డులో చెత్తను వేసిన తీరును చూసి మండిపడ్డారు. ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారంగా ఎలా చెత్తను వేస్తారని సిబ్బందిని మందలించారు. ఆయన వెంట మునాఫ్, కౌన్సిలర్ న్యాయమతుల్లా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య భద్రతకే జగనన్న ఆరోగ్య సురక్ష

ఓబులవారిపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం అని ఎంపీడీఓ విజయారావు పేర్కొన్నారు. బుధవారం యల్లాయపల్లె సచివాలయ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జరుగు నారాయణరెడ్డి, సర్పంచ్ పోలి పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటసుబ్బయ్య, ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే సీఎం జగన్ లక్ష్యం

సంబేపల్లె : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగుతుందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్దన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరధిలోని రౌతుకుంట పంచాయతీలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో దాదాపు 21 వేల మంది వైద్య సిబ్బందితో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మద్దిలేటి, సర్పంచ్ హసీనా, తహసీల్దార్ మహేశ్వరీభాయి, ఎంపీడీఓ నరసింహులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సంబేపల్లె: మందులను అందిస్తున్న విష్ణువర్దన్ రెడ్డి



గాలివీడు: మాట్లాడుతున్న యదుభూషన్‌రెడ్డి

పేదలందరికీ ఆరోగ్య భరోసా

గాలివీడు : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఆరోగ్య భరోసా దక్కుతుందని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గాలివీడు-1 సచివాలయం పరిధిలోని పెద్దూరు ఉర్దూ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, మైనార్టీ నాయకులు, జెడ్పీటీసీ సభ్యులు ఖాదర్‌మోహిద్దీన్, వైద్యులు, వైద్య సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.

దిగువగొట్టివీడులో..

చిన్నమండెం : మండల పరిధిలోని దిగువగొట్టివీడు గ్రామ సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీఓ దివ్య, తహసీల్దార్ శ్రీరాములునాయక్‌లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులకు వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కొందరిని పలు ఆసుపత్రులకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరసయ్యస్వామి, సర్పంచ్ రమణ, వైద్యులు డా.రఫీవుల్లాఖాన్, డా.సంయుక్త, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వరం..

నందలూరు (రాజంపేట) : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరమని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. బుధవారం నాగిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని అరవపల్లి ప్లే గ్రౌండ్‌లో ఎంపీడీఓ సౌభాగ్యమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు స్పెషలిస్టు వైద్యులతో సేవలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. అనంతరం ఎంపీడీఓ, సర్పంచ్ రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. అలాగే అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార పదార్థాలను పరిశీలించి రుచి చూశారు.



ఓబులవారిపల్లె మండలంలో..



రాజంపేట: స్టాల్స్‌ను పరిశీలిస్తున్న అధికారులు



చిన్నమండెం: ఆరోగ్య సురక్ష కార్యక్రమ దృశ్యం

వయోవృద్ధులు హక్కులపై అవగాహన కలిగివుండాలి



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న నందలూరు జడ్జి లత

నందలూరు (రాజంపేట) : వయోవృద్ధులు వారికున్న హక్కులపై అవగాహన కలిగివుండాలని మండల లీగల్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె.లత పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ వయోవృద్ధులు దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వయోవృద్ధులకు ఉన్న పథకాలు, చట్టాలు గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ వారి తల్లిదండ్రులను పోషించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చట్టరీత్యా శిక్షార్హులన్నారు. వృద్ధులు జీవనానికి ఏదైనా ఆటంకం కలిగిన వారు న్యాయ సేవాధికార సంస్థని సంప్రదించాలని తెలియజేశారు. సీనియర్ సిటిజన్ యాక్ట్ గురించి వివరించారు. సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి నరసింహులు, న్యాయవాదులు ఎస్.మహమ్మద్ అలీ, షఫీవుల్లా ఖాన్, ఆనంద కుమార్, సుబ్బరామయ్య, ఏవీ సుబ్రమణ్యం, వినయ్ కుమార్, రాబిన్ మోహన్, రాజంపేట అడ్వకేట్లు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది, పీఎల్‌వీలు పాల్గొన్నారు.

సుండుపల్లెలో 'మేడా' సుడిగాలి పర్యటన

- పలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభం
- గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి

రాజంపేట : సుండుపల్లె మండలంలో రాజంపేట శాసనసభ్యుడు మేడా మల్లికార్జునరెడ్డి బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు పార్టీ నాయకులతో సమావేశాలు, పరామర్శలు నిర్వహించారు. ముందుగా మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేష్ షీట్స్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెలే వెంట ఎంపీపీ రాజమ్మ, జెడ్పీటీసీ ఇస్మాయిల్, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నేతలు, వైద్య, రెవెన్యూ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పరామర్శలు, నివాళులర్పించిన ఎమ్మెల్యే

సుండుపల్లె మండలం చిన్నగొల్లపల్లె గ్రామంలో బొల్లువాండ్లపల్లెలో మాజీ ఎంపీటీసీ రామిశెట్టి రెడ్డయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. రెడ్డయ్య కుమారుడు బాలజీ గుండెపోటుతో మృతిచెందిన సంగతి తెలిసిందే. పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే రాజంపేట పట్టణంలో ఈడిగ కార్పొరేషన్ స్టేట్ డైరక్టరు దాసరి చిదానందగౌడ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.



రాజంపేట: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను సందర్శించిన ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

ఈయన వెంట పట్టణ కన్వీనరు కృష్ణారావు, కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభం

మండలంలోని పొలిమేరపల్లె గ్రామంలో పలు ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాలను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. ప్రారంభించిన వాటిలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, పాల కేంద్రాలు ఉన్నాయి. ఎమ్మెల్యే వెంట పొలిమేరపల్లెతోపాటు సుండుపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, వ్యవసాయ, సచివాలయ అధికారులు పాల్గొన్నారు. పలువురు మహిళలు స్థానికంగా ఉన్న సమస్యలను విన్నవించారు. వాటి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

గడప గడపకు మన ప్రభుత్వంలో

పొలిమేరపల్లెలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి చేస్తున్న ప్రభుత్వం మళ్లీ రావాలన్నారు. జగనన్నను ఆశీర్వదించాలని కోరారు.

ఏఐటీఎస్‌లో ఎన్‌సీసీ ఎంపికలు

రాజంపేట : ఏఐటీఎస్‌లో బుధవారం తిరుపతిలోని 5వ ఆంధ్రా గరల్స్ బెటాలియన్ ఎన్‌సీసీ ఎంపికలను నిర్వహించింది. బెటాలియన్ ప్రతినిధులు ధర్మవీర్‌సింగ్ సుబేదార్ నాయక్, భరత్‌కుమార్ హవాల్దార్ నేతృత్వంలో విద్యార్థినుల ఎంపికను జరిపారు. మానసిక, శారీరక దృఢత్వ పరీక్షలను చేసి, 55 మందిని ఎన్‌సీసీకి ఎంపిక చేశారు. కార్యక్రమంలో పీడీ, ఎన్‌సీసీ కో-ఆర్డినేటర్ డా.బి. నాగముని, సీటీఓ దీప్తిలు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

చిట్వేలి : ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నగిరిపాడు శాఖ ఆధ్వర్యంలో బుధవారం తుమ్మకొండ గ్రామంలో నాబార్డు వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఘర్ ఘర్ కిసాన్ క్రెడిట్ కార్డు అభియాన్ కార్యక్రమంలో భాగంగా బ్యాంకులో కల్పిస్తున్న సౌకర్యాలు, రుణాలు, ఇన్సూరెన్సు పథకాలు తదితర వాటిపై కళాజాత బృందం వారు పాటలు, మాటలు, మ్యాజిక్ షో ద్వారా ఖాతాదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేనేజర్ వెంకటసాయి కృష్ణ, బ్యాంకు సిబ్బంది, సుధాకర్ (మెజీషియన్), ప్రభాకర్ (డప్పు), గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నదానం

చిట్వేలి : దేవమాచుపల్లి సర్పంచ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి తండ్రి ఎల్‌వీ సుబ్బారెడ్డి 25వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం పేదలకు అన్నదానం చేశారు. స్థానిక విద్యావనరుల కార్యాలయ ప్రాంగణంలో మానవత ఆధ్వర్యంలో పేదలకు, యాచకులకు, పారిశుధ్య కార్మికులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాయిరాం, మునిరావు, కమటం వెంకటేశ్వర్లు, మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెనగలూరులో ప్రజాదర్బార్

పెనగలూరు : మండల కేంద్రమైన పెనగలూరు సచివాలయంలో ఉప సర్పంచ్ చిన్న వెంగల్ రెడ్డి బుధవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. పంచాయతీకి సంబంధించి ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది ద్వారా పంచాయతీ ప్రజలకు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.



పాల్గొన్న ఉప సర్పంచ్

మంచి జరగాలంటే మళ్లీ జగనన్నే రావాలి

ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : పేదలకు మంచి జరగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్వాతంత్ర్యం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ×ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే× కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందిస్తున్న నాయకుడు మరోసారి ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్న సురక్ష ఇలా ఎన్నో కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు వివరించేందుకే ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం అని అన్నారు. మండలస్థాయి, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 11 నుంచి నవంబర్ 11 వరకు నెల రోజుల పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు అందరూ ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న చేసిన మంచిని వివరించి, వారి మద్దతు కోరాలని సూచించారు. అదే సమయంలో ప్రజలకు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. తప్పుచేసి జైలుకెళ్ళిన వారు డప్పులు మోగిస్తే బయటకు వస్తారా అని ప్రశ్నించారు. చంద్రబాబు కేసు కోర్టుల పరిధిలో ఉందని, టీడీపీ వాళ్ల ధర్నాలు, ప్లేట్లు మోగిస్తే నిజాలు అబద్ధాలు కావన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ప్రజల కోసం ఒక్క సంక్షేమ పథకమైనా తెచ్చారా, ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. నాలుగున్నరేళ్లలో వైఎస్ జగన్ ప్రభుత్వం 2.30 లక్షల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. ఎంతోమంది పేదలకు సొంతింటి కల తీర్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, కన్వీనర్లు చెవ్వు శ్రీనివాసులరెడ్డి, సుధాకర్‌రాజు, ముస్తాక్, జిల్లా కోఆప్షన్ మెంబర్ వైఎస్ అన్వర్‌బాషా, ఏపీటీడీసీ డైరెక్టర్ మందల నాగేంద్ర, ఉప సర్పంచ్ తోట శివసాయి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ.నాగేంద్ర, జెడ్పీటీసీ రత్నమ్మ, పట్టణ అధ్యక్షుడు సిహెచ్.రమేష్, ఎంపీటీసీలు జనార్దన్‌రాజు, బండారు మల్లిఖార్జునలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

'న్యాయమైన కోర్కెలను పరిష్కరించండి'

రాయచోటి టౌన్ : మా న్యాయపరమైన కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ రాయచోటి పోస్టాఫీస్ కార్యాలయం ఎదుట గ్రామీణ తపాలాశాఖ ఉద్యోగులు నిరసన తెలిపారు. బుధవారం యఫ్ఎన్‌పీఓ (తపాలాశాఖ)వారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా రాయచోటి పోస్టాఫీస్ కార్యాలయం ఎదుట అబ్బవరం గ్రామ పోస్టాఫీస్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ హరిప్రసాద్, గొర్లమొదవీడు గ్రామ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ఎస్.ఇస్మాయిల్ జమీవుల్లా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల పని గంటలు 8 గంటలకు పరిమితం చేయాలన్నారు. 12, 24, 36 సీనియార్టీని బట్టి ఇంక్రిమెంట్‌లు మంజూరు చేయాలని కోరారు. పదేళ్లకు ఒక సారి జీడీఎస్‌లకు పదోన్నతులు కల్పించాలని కోరారు. కమలేష్ చంద్ర కమిటీ ఇచ్చిన సిఫార్సులను వెంటనే అమలుపరచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.

రాజంపేట టీడీపీలో 'బాబుతో నేను' చిచ్చు!

రాజంపేట : రాజంపేట తెలుగుదేశం పార్టీలో బాబుతో నేను నినాదం చిచ్చురేపింది. బుధవారం పార్లమెంట్ అభ్యర్థిగా నియోజకవర్గానికి పరిచయమైన గంటా నరహరి రాత్రికిరాత్రికే రాజంపేట, నందలూరుతో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బాబుతో నేను ఫ్లెక్సీలను గంటా వర్గీయులు ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ క్యాడర్‌పై పట్టు జారిపోకుండా బత్యాల రాజకీయం చేస్తున్నారు. గంటా నరహరి ఎమ్మెల్యే అభ్యర్థి తానే అంటూ నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లోని నాయకుల ఫొటోలతో వేసిన ఫ్లెక్సీలను ఫ్లెక్సీలోని ఉన్న నాయకుడి అనుచరులే చించివేయడంతో పార్టీలో చర్చనీయాశమైంది. దీంతో రాజంపేట టీడీపీలో వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. రాజంపేట టీడీపీ అభ్యర్థిత్వం తమదంటే తమదంటూ నలుగురు నేతలు వారి అనుచరుల వద్ద తెలుపుతుండటంతో నియోజకవర్గంలోని పార్టీ కేడర్ నిట్టనిలువునా చీలిపోయింది.



గంటా వేసిన బాబుతోనేను ఫ్లెక్సీని చించివేసిన తమ్ముళ్లు

జోనల్ స్థాయి అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయులు

రామాపురం : నేడు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కడప జెడ్పీ కార్యాలయంలో కడప ఉమ్మడి జిల్లాలో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆకేపాటి ట్రస్టు ద్వారా జోనల్ స్థాయి అవార్డులకు మండలం నుంచి 7 మందిని ఎంపిక చేసినట్లు ఎంఈఓ రామకృష్ణుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సరస్వతిపల్లె ఎంపీపీ పాఠశాలలో సి.రాజీకుమారి, మేదరపల్లె పాఠశాలలో ఆర్వి సౌభాగ్య లక్ష్మి, గువ్వలచెరువు ఉర్దూ పాఠశాలలో పి.ఇంతియాజ్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆనంద్ రాజు, నల్లగుట్టపల్లె ఎంపీపీ పాఠశాలలో ఎస్.మల్‌రెడ్డి, ఏకిపల్లె ఎంపీపీ పాఠశాలలో వై.నారాయణరెడ్డి, ఎస్.కాంపల్లి ఎంపీపీ పాఠశాలలో వై.మల్లేశ్వరిలకు అవార్డుల రావడం పట్ల మండలంలోని ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఆకేపాటి అవార్డుకు ఎంపికైన నాగబసమ్మ

గాలివీడు : ఆకేపాటి ట్రస్టు జోనల్ స్థాయి అవార్డుకు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సరిపిరాళ్ల నాగబసమ్మ ఎంపికైంది. మండలంలోని గోరాన్‌చెరువు గ్రామం పెద్దబల్లి ఎంపీయూపీ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న నాగబసమ్మ రామాపురం, గాలివీడు మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా అంకితభావంతో విధులు నిర్వర్తినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ అవార్డును గురువారం కడప నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆకేపాటి ట్రస్టు వ్యవస్థాపకులు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని, జ్ఞాపికను అందించనున్నారు.

పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



లక్కిరెడ్డిపల్లె: అంగన్‌వాడీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీమంతంలో పాల్గొన్న ఎంపీపీ



రైల్వేకోడూరు అర్బన్: గర్భిణులకు శ్రీమంతం నిర్వహిస్తున్న దృశ్యం

లక్కిరెడ్డిపల్లె : గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేలా అంగన్‌వాడీ ఆయాలు, కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో 'సంకల్ప సప్తహ' కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని గర్భిణులు, బాలింతలకు సామూహిక శ్రీమంతం, అన్నప్రాసన కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ ఉదయ్‌శంకర్ రాజు, ఎంపీడీఓ వెంకటరమణారెడ్డిలతో కలిసి సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. 75 మంది గర్భిణులకు శ్రీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రైల్వేకోడూరు అర్బన్ : స్త్రీలకు పోషకాలు ఎంతో అవసరమని సీడీపీఓ సౌభాగ్యమ్మ బుధవారం తెలిపారు. స్థానిక మండల సభా భవనంలో మండలంలోని 115 అంగన్‌వాడీ కేంద్రాలలో న్యూట్రీషియన్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సభా భవనంలో గర్భిణులు, చిన్నపిల్లల తల్లులకు న్యూట్రీషియన్ కార్యక్రమం గురించి వివరించారు. చిన్నారులకు అన్నప్రాసన చేసి గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటిసి రత్నమ్మ, సీహెచ్ రమేష్, రత్తయ్య, సరళాదేవి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : మెరుగైన పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అని సిడీపీఓ సౌభాగ్యమ్మ పేర్కొన్నారు. బుధవారం అనంతరాజుపేట - 2 సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోకపోవడం వలన వచ్చే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఎంపీటీసీ జనార్దన్‌రాజు, ఎంపీడీఓ జాషువా, జెడ్పీటీసీ రత్నమ్మ, సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ ఎన్‌సీసీ అధికారిగా రాజమోహన్‌రెడ్డి



రాజంపేట టౌన్ : యోగి వేమన యూనివర్సిటీ పరిధిలో ఎన్‌సీసీ ఉత్తమ అధికారిగా అవార్డును అందుకున్నట్లు రాజంపేట ఎన్‌సీసీ అధికారి డాక్టర్ ఎల్.రాజమోహన్‌రెడ్డి బుధవారం ఇక్కడి విలేకరులకు తెలియజేశారు. యూనివర్శిటీలో నిర్వహించిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో అధికారులు తనను సత్కరించి అవార్డును అందజేయటం మరువరానిదని తెలియజేశారు. 22-23 సంవత్సరంలో తాము చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను అధికారులు గుర్తించి ఈ అవార్డును అందజేశారని తెలియజేశారు.

చరిత్రలో ఎన్నడూ చూడని సంక్షేమం

- అర్హత ఉంటే ఇళ్ల ముంగిటకే సంక్షేమ పథకాలు
- గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



ప్రజలకు అందిన సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం : ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించడమే తన లక్ష్యమని వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రాచపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మండలంలోని నాయునివారిపల్లె, పొలిమేరపల్లె, ఎగువ ఉప్పరపల్లె, గంగనేరు హరిజనవాడ, గంగనేరు, వడ్డెపల్లె, రాచపల్లెలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు, ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో పార్టీలు, కులాలు, మతాలకతీతంగా అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నాలుగేళ్ల పాలనలో ప్రతి ఇంటికి వేలాది, లక్షలాది రూపాయలు లబ్ధి పొందారన్నారు. గ్రామ సచివాలయం వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేసి పాలనను ప్రజల చెంతకు చేర్చామని చెప్పారు.

ఇంటింటా సీఎం జగన్ పేరు మార్మోగుతోంది..

గ్రామాల్లోని ప్రతి ఇంటా సీఎం జగన్ పేరు మార్మోగుతోంది. గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటి పర్యటనలో మీరు ఏయే పథకాలు లబ్ధిపొందారని శ్రీకాంత్‌రెడ్డి అడుగుతుంటే అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతిదీవెన పథకాల ద్వారా తమ పిల్లలను చదివించుకోగలుగుతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు జవాబిచ్చారు. వైఎస్సార్ రైతు భరోసా ద్వారా పెట్టుబడి నిధి అందిస్తున్నారని, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతింటే ఆ సీజన్ ముగిసేలోపే బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలు అందించిన సీఎం జగన్‌కు అండగా నిలుస్తున్నారని రైతులు ఆనందంగా వివరిస్తున్నారు. సీఎం జగన్ ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రతి ఇంట్లో రెండు మూడు పథకాలుకు పైగా లబ్ధి పొందామని ఎమ్మెల్యే ఎదుట తమ ఆనందాన్ని వెల్లిబుచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభం

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాచపల్లె గ్రామంలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి వద్దే వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఐదు అంచెల్లో జరిగే ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక రోగులు, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులు -పిల్లలు, యువత ఇలా ప్రతి ఒక్కరి ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని కచ్చితంగా పరిష్కరించేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడికోట జనార్దన్‌రెడ్డి, జెడ్పీటీసీ మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్లపు విశ్వనాథరెడ్డి, వైద్యాధికారి విజయ్‌కుమార్, సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ ద్వారకనాథరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, పెద్దిరెడ్డి, వైస్ ఎంపీపీలు రవిశంకర్‌రెడ్డి, బాబు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, వెంకట్రామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, గణేష్‌కుమార్‌రెడ్డి, లోకేష్, హరి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.